క్లుప్తంగా

రేపు విద్యుత్ గ్రీవెన్స్ డే

రామన్నపేట : రామన్నపేట విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 16న (శనివారం) విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ డేను నిర్వహించనున్నట్లు ఏడీఈ సీహెచ్ నరేష్‌కుమార్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీజీఆర్ఎఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉదయం 11గంటలనుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గ్రీవెన్స్‌డే కొనసాగుతుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే వినియోగదారులు ఆధార్‌కార్డు, కరంటుబిల్లు రశీదు తీసుకుని రావాలని సూచించారు. రామన్నపేట, వలిగొండ మండలాలకు చెందిన వినియోగదారులు ఈ అవకాశాన్ని విని యోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

రామన్నపేట : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రాములు డిమాండ్ చేశారు. గురువారం రామన్నపేటలో జరిగిన యూనియన్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 17న భువనగిరిలో జిల్లా సర్వసభ్య సమావేశంనిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి భిక్షపతి, ప్రధానకార్యదర్శి యానం విజయ్‌కుమార్ హాజరవుతారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి జనపాల కిషన్ స్వామి, నర్సింహ, కిష్టయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా గుండాల మండల తహసీల్దార్ జాల కుమారీని నియమించారు. గురువారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన తహసీల్దార్ ఆడెపు అండాలు సెలవుపై వెళ్లారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని బండ సోమారం గ్రామంలోని సురుపంగ రవి మృతి చెందాడు. గురువారం మృతుడి కుటుంబ సభ్యులను సర్పంచ్ పద్మకృష్ణా గౌడ్ పరామర్శించారు. మాజీ జెడ్పీటీసీ గుండేటి విజయ దత్తాత్రి సహకారంతో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు కార్యక్రమంలో మాజీసర్పంచ్ సురుపంగ మాధవి ఐలయ్య, మజ్జిగ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రం నర్సయ్య, యాట వెంకటేష్, జెట్టి రాంనర్సిరెడ్డి, సురుపంగ కిష్టయ్య, సురుపంగ పాపయ్య పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన పులి వీరాంజనేయులు అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం హెల్పింగ్ హ్యాండ్స్ యువకులు బాధిత కుటుంబానికి రూ. 8వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్, మంత్రాల సుమన్, చిగుర్ల గణేష్, గౌర వినయ్, దేవనపల్లి గణేష్, మహేష్, రమేష్, బోగ దినేష్, నరేష్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

దైవభక్తితో మానసిక ప్రశాంతత

ఆలేరురూరల్ : దైవభక్తితోనే మానసిన ప్రశాంతత కలుగుంతుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలో నిర్మిస్తున్న హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ స్లాబ్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, బేతిరాములు, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, అడెపు బాలస్వామి, వెంకటేష్, పంతం కృష్ణ, పత్తి వెంకటేష్, పాశికంటి శ్రీను, దయ్యాల సంపత్, వెంకటేష్, గణేష్, వినయ్ పాల్గొన్నారు.

ఘనంగా జిట్టా బాలకృష్ణా రెడ్డి జన్మదిన వేడుకలు

భువనగిరి: పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు అజీమోద్దీన్, భగత్, వెంకటనర్సింగ్‌నాయక్, స్వామి, రాజు, గోపాల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాల్సకృష్ణారెడ్డి జన్మదినం వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మండలంలోని టేకులసోమారం గల సాధన మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నానచర్ల రమేష్, మస్కు నర్సింహ, కొండూరు సత్తయ్య, లవ కుమార్, అంబటి మోహన్, యాదగిరి పాల్గొన్నారు.

టాటా ఏస్ ఢీకొని వ్యక్తికి గాయాలు

అడ్డగూడూరు: మండల పరిధిలోని చిర్రగూడూరు స్టేజీ వద్ద టాటా ఏస్ వాహనం ఢీకొని ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటన గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిర్రగూడూరు గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ వర్కర్ శ్రీరాముల యాదయ్య గురువారం గ్రామ శివారులోని పంచాయతీ బోరు మోటారును పరిశీలించి సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా చిర్రగూడూరు స్టేజీ వద్ద తిరుమలగిరి నుంచి మోత్కూరు వైపు వెళ్తున్న టాటా ఏస్ వాహనం వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాదయ్య కూడి కాలుకు తీవ్ర గాయం కాగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదాబాద్‌కు తరలించారు. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ నాగరాజు తెలిపారు.

ఎక్కడి ఆటోలు అక్కడే


రామన్నపేటలో ప్రయాణికుల కోసం ఎదురుచూస్తున్న ఆటో డ్రైవర్లు


గిరాకీ లేక బోసిపోయిన చిట్యాల రూట్ ఆటోస్టాండ్

- మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఎఫెక్ట్
- గిరాకీ లేక ఆటో డ్రైవర్ల దిగులు

రామన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ఆటోడ్రైవర్ల ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే మహాలక్ష్మి పథకం ప్రారంభమైన రోజు నుంచి ఆటోల గిరాకీ గణనీయంగా పడిపోయింది. ప్రయాణికులు ఎక్కకపోవడంతో ఆటో డ్రైవర్లు దిగులు చెందుతున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో తమ ఉపాధి అవకాశాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. రామన్నపేట మండల కేంద్రం నుంచి చిట్యాల, వలిగొండ, చౌటుప్పల్, అమ్మనబోలు, లక్ష్మాపురం, కక్కిరేణి మార్గాల్లో నిత్యం రెండు వందలకు పైగా ఆటోలు నడుస్తుంటాయి. వాటిలో 90శాతం ఆటోలకు డ్రైవర్లే యజమానులు. రామన్నపేట–చిట్యాల, రామన్నపేట–వలిగొండ రూట్లో 50కి పైగా ఆటోలు నడిచేవి. ఈ మార్గంలో అరగంటకో ఆర్టీసీ బస్సు నడుస్తుంది. ఇప్పుడు ప్రయాణికులు బస్సు వచ్చే వరకు వేచి ఉంటున్నారు కానీ ఆటోలు ఎక్కడం లేదు. ఎక్స్‌ప్రెస్ చార్జీ భరించలేని వారు గతంలో ఆటోలు ఎక్కడానికి మొగ్గు చూపేవారు. ఎక్స్‌ప్రెస్ బస్సులలో కూడా మహిళలకు ఫ్రీ కావడంతో ప్రయాణికులు లేక ఆటోస్టాండ్‌లు వెలవెలబోతున్నాయి. ఆటో ఎక్కిన ఒకరిద్దరు ప్రయాణికులు ఆగడం లేదు. గత్యంతరం లేక ఒకరిద్దరి ప్యాసింజర్లతోనే నడుపాల్సి వస్తుంది. ఇలా నడిపితే ఇంధనం ఖర్చు కూడా మిగలడం లేదనే ఆవేదన ఆటో డ్రైవర్లలో వ్యక్తమవుతుంది. చౌటుప్పల్ మార్గంలో సిరిపురం, వెల్లంకి, సర్నేనిగూడెం తదితర గ్రామాల మీదుగా రెండున్నర గంటలకు ఒకటి చొప్పున ఆరు ట్రిప్పులు పల్లెవెలుగు బస్సు నడుస్తుంది. ఈ మార్గంలో ప్రయాణికులు బస్సు సమయానికి తయారై బస్సు ఎక్కడానికి మొగ్గు చూపుతున్నారు తప్ప ఆటోలు ఎక్కడానికి ముందుకు రావడం లేదు. పరిస్థితి ఇలానే ఉంటే పూటగడవటం కష్టమవుతుందని, ఫైనాన్స్, బ్యాంకు వాయిదాలు కట్టలేక ఆటోలు అమ్ముకోవాల్సి వస్తుందని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గిరాకీ సగానికి పడిపోయింది



“మూడు రోజులుగా గిరాకీ సగానికి పడిపోయింది. రెండున్నర గంటలకు ఒక సారి బస్సు వస్తుంది. కాబట్టి ఒక ట్రిప్‌పైనా వస్తుంది. రోజుకు వంద రూపాయలకు మించి మిగలడం లేదు. అరగంటకో బస్సు వచ్చే మెయిన్ రూట్లలో అసలు గిరాకీనే లేదు. మహిళలు ఆటోల వైపు కూడా రావడం లేదు. గతంలో ఎక్కి తొందర పెట్టిన వాళ్లు పిలిచి ఎక్కమన్నా ఎక్కడం లేదు.

– నోముల యాదగిరి, ఆటోడ్రైవర్, రామన్నపేట

ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్

రామన్నపేట : ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేసి కూలీలకు పనులు కల్పించాలని జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్ అన్నారు. గురువారం రామన్నపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పనులపై జరిగిన 14వ విడత సామాజిక తనిఖీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధిహామీ పథకం లక్ష్యాలను నెరవేర్చడంలో ఫీల్డ్ అసిస్టెంట్‌ల పాత్ర కీలకమన్నారు. పనుల నిర్వహణ, బిల్లులు, వేతనాల చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని చెప్పారు. అనంతరం ఏపీడీ శ్యామల మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలను ధ్వంసం చేసినవారికి నోటీసులు ఇచ్చి రీ ప్లాంటేషన్ చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అప్పం లక్ష్మీనర్సు, కడమంచి సంధ్య, ఎంపీటీసీలు మడూరి జ్యోతీ, పూస బాలమణి, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, ఏపీఓ చండీరాణి, ఆదిత్య, వీరమల్లు, వెంకన్న, ఎస్ఆర్‌పీ రజిత పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ, బ్యాగులు పంపిణీ


బ్యాగులు అందజేస్తున్న దివీస్ ప్రతినిధులు

వలిగొండ : మండలంలోని గోకారం, జాలుకాల్వలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చౌటుప్పల్‌లోని దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో బ్యాగులు, షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివీస్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తుర్కపెల్లి మాదవి సురేందర్,మద్దెల సందీప్, వల్లూరు వెంకట్ రాజు, సాయి కృష్ణ, యాదయ్య, అపర్ణ పలువురు దివీస్ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమ పరిరక్షణకు చర్య తీసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనర్సయ్య

మోత్కూరు : చేనేత పరిశ్రమ పరిరక్షణకు ప్రభుత్వం చర్య తీసుకోవాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య కోరారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చేనేత మిత్ర, చేనేతకు చేయూత, చేనేత బీమా పథకాలను కొనసాగిస్తూ చేనేత సహకార వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. రాష్ట్రంలో చేనేత సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించి సంఘాల ద్వారా చేనేత కార్మికులకు పని కల్పించాలన్నారు. సంఘాలలో ఉత్పత్తయిన వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి పోచం కన్నయ్య, చేనేత కార్మికులు జెల్ది సోమయ్య, గుర్రం అంబదాస్, దోర్నాల మచ్చగిరి, కందుల వెంకన్న, వల్లకాటి శ్రీను, పోచం విమలమ్మ, పోచం సత్యలక్ష్మి, దోర్న స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి


మాట్లాడుతున్న యానాల దామోదర్‌రెడ్డి

మోత్కూరు : ఈ నెల 26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ మోత్కూరు మండల కౌన్సిల్ సమావేశం మున్సిపల్ కేంద్రంలోని కేఆర్ భవన్‌లో చాపల అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, తెలంగాణ ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు బుషిపాక నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు జిట్ట రాములు, పల్లపు అంతయ్య, చేతరాశి సత్తయ్య, దొండ రాములు, బోడ సోమనర్సయ్య, పెండెం వెంకటేశ్వర్లు, దొండ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి

ఆత్మకూరు(ఎం): పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పి. పావని కోటేశ్వరి అన్నారు. గురువారం ఆ విద్యార్థులకు ఆకు కూరలు–కూరగాయలు–సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకు కూరలు, కూరగాయల్లో పోషకాలు అధికంగా ఉంటాయన్నారు. పౌష్టికాహారం తీసుకుంటే మంచి ఆరోగ్యం మనకు చేకూరుతుందని వివరించారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవని , చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మోహనాజ్, రజిత, వైష్ణవి, లావణ్య, నాగలక్ష్మి, నాగరాణి, మమత, భవాణి, అశ్విని, హారతి, సూర్య, యాదగిరి పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


భువనగిరి : కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

భువనగిరి : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. సమ్మెలో భాగంగా పట్టణంలోని హెడ్ పోస్టాఫీసు కార్యాలయం ఎదుట కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జీడీఎస్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు సత్తయ్య మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే అధికారులు నోటీలు జారీ చేసి సమ్మెను విరమించాలని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. గ్రామీణ తపాల ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అందుకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీడీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు వెంకటయ్య, మురళీ, సత్యనారాయణ, ఇమ్రాన్, ఉమారాణి, పద్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

మోత్కూరు : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తపాలా ఉద్యోగులు స్థానిక సబ్ పోస్టాఫీస్ ఎదుట చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ కమలేష్ చంద్రకమిటీ సిఫార్సులను అమలు చేయాలన్నారు. 180 రోజుల పెయిడ్ లీవ్స్ దాచుకునే సౌకర్యం కల్పించాలన్నారు. జీడీఎస్‌లను డిపార్ట్‌మెంట్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రభుత్వ వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌యూజీడీసీ తపాలా ఉద్యోగుల సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు ఎండీ మౌలానా, ఎల్లస్వామి, రామచందర్, సాయికృష్ణ, వెంకటాచారి, రాజమల్లు, రాంరెడ్డి, నవ్య, మురళీ, బుచ్చయ్య, అంజలి, చరణ్, మధు, తరుణ్, అనిఫ్, సాయికృష్ణ, ఖలీల్ పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల నిరసన ర్యాలీ

రామన్నపేట : గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. సమ్మెలో భాగంగా రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి మండలాలకు చెందిన తపాలా ఉద్యోగులు నిరసన ర్యాలీ నిర్వహించారు. గ్రామీణ తపాలా ఉద్యోగులను కేంద్రప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎం.యాదయ్య, ఉపాధ్యక్షుడు జి.లింగస్వామి, మతిన్, ప్రభాకర్‌చారి, గౌసు, యాదయ్య, కేతనాయక్, శ్రీకాంత్, శివ, కిరణ్, శివప్రసాద్, సాయి, అరవింద్, రమాదేవి, సుజాత, మౌనిక, వాజీద్, హరిప్రసాద్, గోపి, హరీష్, జానీ, సత్యం, స్వప్న, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు ఎండీ. మసూద్‌షరీఫ్ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా గ్రామీణ డాక్‌సేవక్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు తపాలా ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మె గురువారం మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయడంతో పాటు పెన్షన్ వంటి అన్ని ప్రయోజనాలను వర్తింపజేయాలని కోరారు. 12, 24, 36 సంవత్సరాల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు.


వలిగొండలో..

కార్యక్రమంలో బికోజి, శ్రీనివాస్, కాషయ్య, రామస్వామి, చిరంజీవి, పాండునాయక్, పాపిరెడ్డి, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు తపాలా ఉద్యోగులు మాట్లాడుతూ కమలేష్ కమిటీ సిపారసులు వెంటనే అమలు చేయాలన్నారు. సీనియార్టీ ప్రకారం ఇంక్రిమెంట్లు అందజేయాలని, వైద్య సదుపాయం రూ.5 లక్షలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పలుసం భిక్షపతి, మైసోల్ల శంకర్, లక్ష్మీనర్సు, మల్లేశం, క్రాంతి కుమార్, శంకరయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ : తపాలా కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు


రామన్నపేట : నిరసన ర్యాలీలో పాల్గొన్న తపాలా ఉద్యోగులు


మోత్కూరు : సమ్మెలో పాల్గొన్న తపాలా ఉద్యోగులు

అయ్యప్పస్వామి మాలధారులకు అన్నదానం


భువనగిరిరూరల్: అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేస్తున్న ముస్లిం యువకుడు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్, మాజీ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, డాక్టర్ సుమన్‌కళ్యాణ్, తూర్పాటి శంకర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, తాడూరి పరమేష్, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్,రాము పాల్గొన్నారు.

స్వాములకు ముస్లిం యువకుడి అన్నదానం

భువనగిరి రూరల్ : భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో అయ్యప్ప మాలధారులకు గురువారం భువనగిరి పట్టణానికి చెందిన ఎండీ అక్బర్ అయ్యప్ప అన్నదానం చేసి మతసామరస్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు దండ బోయిన బాలరాజ్ యాదవ్, సింగిరెడ్డి సుధామోహన్ రెడ్డి, సల్ల పాండు, బొబ్బల నరేందర్ రెడ్డి, మొగుళ్ల భాస్కర్ రెడ్డి, సామల శివ, పల్లేపటి నరేందర్, పబ్బాల నరసింహ, గుమ్మల ప్రవీణ్, రాపాక నరేష్, కుమార్ , భరత్, శివ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో ..

గుండాల : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో మెరుగు యాదలక్ష్మి, ప్రశాంత్, పద్మ, రాములు గురువారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా దార మరియమ్మభిక్షమయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీనివాస్, సైదులు, దుడుక ఉపేంద్ర జ్ఞాపకార్థం దుడుక ఉప్పలయ్యలు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ చిందం వరలక్ష్మిప్రకాష్, గంగాపురం సర్పంచ్ దార సైదులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్‌శర్మ, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేలు


మంత్రికి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామేల్, వేముల వీరేశం

భువనగిరిటౌన్ : రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని గురువారం సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందు సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రామన్నపేట : రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని గురువారం రామన్నపేట కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో వారు మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి, పూస బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గోపాలమిత్రలు

గుండాల : ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను గురువారం గోపాల మిత్రలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర జిల్లా అధ్యక్షుడు పులెపాక రాములు, ప్రధాన కార్యదర్శి రేగు బాలరాజు, గౌరవ అధ్యక్షుడు వంగూరి గోవిందు, సలహాదారుడు బర్మ రామచందర్, జిల్లా కన్వీనర్ సట్టు బాలకిషన్, కోకన్వీనర్ కుమారస్వామి, సూపర్‌వైజర్ భానుచందర్, ఎగమాటి వేణురెడ్డి, శ్రీకాంత్, అశోక్, సుధాకర్, వేణు, చంద్రశేఖర్, కృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డికి సన్మానం

వలిగొండ : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని స్థానిక కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కందాల రామ కృష్ణా రెడ్డి, వడ్డెబోయిన సత్యనారాయణ, కేశిరెడ్డి నీరజ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మందుల సామేల్‌కు..

మోత్కూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కొండగడప గ్రామ అఖిలపక్షం నాయకులు గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలుసుకుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఎర్రబెల్లి మల్లమ్మయాదయ్య, సీపీఐ కార్యదర్శి తొంట తిరుపతయ్య, కాంగ్రెస్ మండల నాయకుడు కస్తూరి వీరస్వామి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్‌చారి, అంబటి విజయ్‌కుమార్, కొప్పుల శ్రీధర్‌రెడ్డి, రమేష్, సోమయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే సామేల్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కళాశాలకు ఓవరాల్ చాంఫియన్ షిప్

భువనగిరి: నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో భువనగిరి పట్టణంలోని ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాంపియన్ షిప్ సాధించిన విద్యార్థులు స్నేహలత, బాల్‌రెడ్డి, కృష్ణయ్య, సుధా, శశికిరణ్, కార్తీకలను వైస్ ప్రిన్సిపాల్ రమేష్ అభినందించారు.

బంగారి శివకు నివాళి

వలిగొండ : మండలంలోని వర్కట్ పల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బంగారి శివ అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. మృతదేహాన్ని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు.

భవిత కేంద్రం పరిశీలన


మాట్లాడుతున్న లింగా రెడ్డి

వలిగొండ : మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని గురువారం యాదాద్రి జిల్లా సంఘటిత విద్యా సమన్వయకర్త పెసరు లింగారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలు భవిత కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయనవెంట సుజాత,కమల తదితరులు ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా పిట్టల బాల్‌రాజు, ఉపాధ్యక్షుడిగా పిట్టల ఏమిలేష్, కార్యదర్శిగా ధ్యానబోయిన నవీన్, సహాయ కార్యదర్శిగా నీల కొండలు, కోశాధికారిగా గువ్వ ఆంజనేయులు, సలహాదారుగా మల్లయ్యలతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

అసెంబ్లీ స్పీకర్‌కు శుభాకాంక్షలు


సీఎం, అసెంబ్లీ స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: సీఎం రేవంత్ రెడ్డిని, అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్‌ను గురువారం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

ప్రతిష్ఠాపన ఉత్సవాలను జయప్రదం చేయాలి

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నిర్మించిన శ్రీకనకదుర్గమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ నిర్మాణ దాతలు ఏనుగు సురేందర్‌రెడ్డి, ఏనుగు సుగంధిని అన్నారు. గురువారం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమాలపై గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 22న కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహం ప్రతిష్ఠాపనతో పాటు శివుడు, ఆంజనేయస్వామి, సంతోషిమాత, గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పూర్ణచందర్‌రాజు, ఎంపీటీసీ యాస కవిత, లాల్‌రెడ్డి, లింగారెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనువాసరెడ్డి, శివ్వారెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

తాగు నీరందించాలి

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపాలిటీలోని ప్రతి వార్డుల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తాగు నీరు అందించాలని బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇంటి పన్ను చెల్లిస్తున్న ప్రతి కుటుంబానికి తాగు నీరందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కటకం రాజు, పగడాలు శ్రీనివాస్, తోట మల్లయ్య, సముద్రాల శ్రీనివాస్, వెంకటేష్, పత్తి రాములు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.